ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం | 7 | జూన్ | 2025 | పేజీలు: 7



# నేడే బక్రీద్ ఏర్పాట్లు పూర్తి

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 6, (ప్రజా జ్యోతి)** ముస్లిం సోదర, సోదరీమణు లకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు శనివారం బక్రీద్ పండుగ సం దర్భంగా జిల్లా కలెక్టర్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగ జరుపుకుంటారని, త్యాగనిరతికి నిదర్శనమన్నా రు. ఈ పండుగ పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా పండుగను భక్తిశ్రద్ధలతో ఆనం సదంగా జరుపుకుంటారని, అల్లాహ్ ఆశీస్సులు ప్రజలం దరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని ఆకాం క్షించారు.

# సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 6, (ప్రజా జ్యోతి)** సీజనల్ వ్యాదుల పట్ల అప్రమ త్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.శు క్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరే ట్ సమావేశ మందిరంలో జి ల్లా కో ఆర్డినేషన్ మీటింగ్ లో సీజనల్ వ్యాధుల సంసిద్ధత పై సంబంధిత అధికారులతో స మావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూ చించారు.నివారణ చర్యలు, ముందస్తు ప్రణాళిక రూపొం దించాలని,ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ పై కలెక్టర్ సమీక్ష నిర్వహించా రు. ప్రస్తుత వాతావరణం ప రిస్థితుల నేపథ్యంలో జిల్లాలో ని ప్రజలకు, ప్రతి ఒక్కరికి ఎ లాంటి అనారోగ్య సమస్యలు రాకుండా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం ప్రచారం ని ర్వహించి, వైద్య సేవలు అం దించాలని జిల్లా కలెక్టర్ సం బంధిత వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, అదనపు వైద్యాధికారి, వైద్యాధికారు లతో కలిసి సీజనల్ వ్యాధులు నివారణ తీసుకోవాల్సిన చర్య లపై సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతా వరణ పరిస్థితులు దృష్ట్యా జి ల్లాలోనీ ప్రజలకు సీజనల్ వ్యా ధుల బారిన పడకుండా ముం దస్తు సమావేశాలు నిర్వహిం చాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు డెం గ్యూ, మలేరియా, చికెన్ గు న్య, విషజ్వరాల పై పూర్తి అవ గాహన తీసుకోవలసిన జాగ్ర త్తలపై క్షేత్రస్థాయిలో గ్రామపం చాయతీలు, పట్టణస్థాయిలో మున్సిపల్ వార్డులలో విద్యా సంస్థలలో ప్రతి ఒక్కరికి అర్థ మయ్యే రీతిలో ప్రచారం నిర్వ హించాలని, అందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రా జ్ శాఖ, విద్యాశాఖ, మెప్మా, స్వయం సహాయక బృందాలు, తదితర సాధనాల ద్వారా పూ ర్తిస్థాయిలో అవగాహన కల్పిం చాలని సూచించారు,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉం టూ వైద్య సేవలు అందించాలని, ఆసుప త్రుల్లో అన్ని వసతులులని, ముందస్తు ..మిగతా 2లో



## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో

# చదివించండి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి, బడిబాట పాటను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 6, (ప్రజా జ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ బడిబా ట 2025-26 కార్యక్రమాన్ని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మన్నూర్ పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్ర మం లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లలో కల్పిస్తున్నటువంటి సౌక ర్యాలు మౌలిక సదుపాయా లు, డిజిటల్ క్లాస్ రూమ్స్, బోధన కృత్రిమ మేధా తరగతు ల నిర్వహణ, అనుభవ అను భవజ్ఞులైనటువంటి ఉపాధ్యా యులచే పాఠశాలలో బోధిన , తెలుగు ఇంగ్లీష్ మీడియం లో బోధన, ఆరోగ్య పాఠశాల ని ర్వాహణ, ఆహ్లాదమైనటువంటి పాఠశాల వాతావరణము, క్రీడలు సాంస్కృతిక కార్యక్ర మాల నిర్వహణ ఇలా అనేక రకాలైనటువంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వ హించడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నిలుస్తున్నాయని పదవ తరగ తి ఫలితాలలో ఉన్నత ఫలితా లను సాధించుకున్నామని, ప్ర భుత్వ పాఠశాల యొక్క నమో దును పెంచే విధంగా ప్రతి ఒక్క పాఠశాల ప్రధానో పాధ్యాయు లు, ఉపాధ్యాయులు తమ వం తు కృషి చేయాలని పేర్కొన్నా రు.ఈ సందర్భంగా బడిబాట పాటను ఈ వేదిక నుండి ..మిగతా 2లో

## జిల్లాలో బాధితులు పోగొట్టుకున్న,

# చోరికి గురైన 100 మొబైల్ ఫోన్లు

**(దాదాపు) 13 లక్షల విలువ) తిరిగి బాధితులకు**

**మొబైల్ ఫోన్ పోయిందా సీ ఈ ఐ ఆర్ లో ఫిర్యాదు చేయాలి**

**జిల్లాలో ఇప్పటివరకు 800 మొబైల్ ఫోన్లు బాధితులకు**

**మొబైల్ ఫోన్లు తిరిగి రాబట్ట డం కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు**

**15 రోజుల వ్యవధిలో 100 మొబైల్ ఫోన్లు తిరిగి సంపా దించిన బృందం**

**సంతోషం వ్యక్తం చేసి, జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియ జేసిన బాధితులు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 6, (ప్రజా జ్యోతి) ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జర గని సందర్భంలో మనకు అ త్యంత విలువైనది. తక్కువ స మయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మె-బైల్ ఫోన్. మొబైల్ ఫోన్ లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబం ధించిన అప్లికేషన్ లు ఉంటా యి. సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్ లు పోగొట్టు కోవ డం, ..మిగతా 2లో



# భూభారతి ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్**

**కొమురం భీమ్ జిల్లా ప్రతినిధి జూన్ 06 ప్రజా జ్యోతి** ప్రభుత్వం చేపట్టిన భూ భారతి ద్వారా భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం సింగారావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును సందర్శించి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా భూ



సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలపై వివరంగా దరఖాస్తులు సమర్పించాలని రికార్డులను సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను త్వరగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను కేటగిరీల వారిగా రిజిస్టర్లు నమోదు చేసి వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు దరఖాస్తు తో పాటు భూమికి సంబంధించిన పత్రాలను జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించవచ్చని తెలిపారు కార్యక్రమంలో తహసిల్దార్ రియాజ్ అలీ రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు



## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 06 ప్రజా జ్యోతి** రైతు సంక్షేమ భాగంగాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు జిల్లాలోని రెబ్బెన మండలం ఎడవెల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో తేమ శాతం తక్కువ ఉన్న దన్ని వెంటనే తూకం వేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని జాప్యం చేయకూడదని తెలిపారు. వర్షాలు సమీపిస్తున్నందున ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు అనంతరం మండలంలోని కొండపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు హాజరై దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును కేటగిరి వారీగా రిజిస్టర్ లో నమోదు చేసి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు త్వరగా పరిష్కరించబడతాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యప్రకాష్ రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**

ప్రణాళిక రూపొందించాలని, వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలుతీసుకుంటామన్నారు. పాఠశాలలు జూన్ 12 న పున: ప్రారంభం అవుతున్నందున్న ప్రతీ పాఠశాలలో , హాస్టల్, స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు వాటర్ శాంపుల్స్ ల్యాబ్ కి పం పించి నీటి తీరు ఎలా ఉందో రిపోర్ట్ తీసుకోవాలన్నారు. శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సా రించి చికెన్ షాప్, ఖాళీ ప్లాట్స్, డ్రెయినేజీ, లలో, ఎక్కడెక్కడ చెత్త ఉన్న చోట పరిశుభ్రత పా టించాలని, సంబంధిత యజ మానులకు ముందుగా తెలిపి పరిశుభ్రంగా ఉంచాలని, లేని యెడల ఫైన్ వేయడం జరు గుతుందని, మున్సిపాలిటీ సి బ్బంది అవగాహన కల్పించాల ని, ఈ వర్షాకాలం లో సీజనల్ వ్యాదులు రాకుండా ముఖ్యం గా హైరిస్క్ గ్రామాలలో ప్రత్యేక శ్రద్ధవహించాలను ఆదేశించా రు.మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, తదితర వ్యాధులు ప్రబలకుండా పిహెచ్ సి లలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.శానిటేషన్ జవాన్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ము న్సిపాలిటీ పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు.అలాగే ఇంట్లో స్టోరేజ్ వాటర్ ఎక్కువ రోజులు ఉన్న వాటిని తొలగిం చాలని , ఈగలు,దోమలు రా కుండా జాగ్రత్తలు తీసుకోవా ల ని అన్నారు.గతంలో కొన్ని హై రిస్క్ ప్రాంతాలలో ఎక్కువ కే సులు వచ్చాయని, ఈ ఏడాది వాటి పై ప్రత్యేక శ్రద్ధ వహించా లని అన్నారు.ఈ సమావేశం లో జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, సీఈఓ జితేందర్, సంబంధిత జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు, ఎంపీఓలు, వై ద్యాధికారులు, మున్సిపల్ కమిషనర్, తదితరులు పా ల్గొన్నారు.






## వెలగనూరులో బడిబాట

దండేపల్లి, ప్రజాజ్యోతి: మండలం వెల్గనూర్ లో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉదయం గ్రామసభ నిర్వహించి అనంతరం ఇంటింటా తిరిగి బడి పిల్లలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్చాలని తల్లిదండ్రులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాజీ సర్పంచ్ బిల్లకూరి శంకరయ్య,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వజ్రా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బాధితులు పోగొట్టుకున్న, చోరికి గురైన 100 మొబైల్ ఫోన్లు

**మొదటి పేజీ తరువాయి...**

దొంగలించ బడటం జరు గుతుంది. తిరిగి వాటిని సంపా దించాలంటే, ఈ సందర్భంలో బాధితులు వెంటనే https://www.ceir.gov.in అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ లో సంప్ర దించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా లో ఇలా పో గొట్టుకున్న మొబైల్ ఫోన్ లను తిరిగి సంపాదించడం కోసం జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్ర త్యేకంగా రికవరీ బృందాన్ని ఏ ర్పాటు చేశారని, ఇలా జిల్లా ఎ స్పీ ఆదేశాలతో వీరు గత 15 రోజుల వ్యవధిలో దాదాపు వి విధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి బాధితులు పోగొట్టు కు న్నటువంటి, దొంగలించబడిన టువంటి 100 మొబైల్ ఫోన్ లను తిరిగి రాబట్టడం జరిగిం ది. మొబైల్ ఫోన్ లను పోగొ ట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో క ష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ ను తిరిగి వారికి అందజే యాలనే సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థా నిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ స మావేశ మందిరంలో ఆదిలా బాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైన బాధితులకు 100 మొబైల్ ఫో న్లు (దాదాపు 13




లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 800 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేసి నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి నెల రోజుల లో పోగొట్టు కున్నటువంటి మొబైల్ ఫోన్ లను తిరిగి రాబట్టి బాధితుల కు అందజేయడం జరుగుతుం దని హామీ ఇచ్చారు. బాధితు లు మొబైల్ ఫోన్లు పోగొట్టు కున్న వెంటనే పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని, ఫిర్యాదు కు ఎలాంటి మీసేవ సెంటర్లలో చలాన్లు కట్టవలసిన అవసరం లేదని తెలిపారు. ముఖ్యంగా రాబట్టిన మె-ంబైల్ ఫోన్ లు హర్యానా, మహారాష్ట్ర లలో ఉండటం వాటిని ప్రత్యేక బృం దం ఆధ్వర్యంలో తిరిగి రాబ ట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాం చ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, పట్టణ సీఐలు బి సునీల్ కు మార్, సిహెచ్ కరుణాకర్ రా వు, కె ఫణిదర్, రిజర్వ్ ఇన్స్ పెక్టర్ డి వెంకటి, ప్రత్యేక బృం దం సభ్యులు పి గోపి కృష్ణ, ఎ స్ సంజీవ్, ఎం ఎ రియాస్, మ జీద్, జి త్రిశూల్, నవనీత్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించండి

**మొదటి పేజీ తరువాయి...**

ఆవి ష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్, మండల విద్యాధికారి ఉదయ్ రావు, ఎంపిడిఓ, పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు సంతోష్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశా ల కమిటీ చైర్మన్ , ఏపిఎం, అం గన్వాడీ సూపర్ వైజర్ మండ లంలోని వివిధ పాఠశాల ప్రధా నో పాధ్యాయులు, ఉపాధ్యా యులు, గ్రామస్తులు, ఎస్ ఎచ్ జి సభ్యులు పాల్గొన్నారు. బడి బాట కార్యక్రమాన్ని జూన్ 6వ తేదీ నుండి జూన్ 30 వరకు గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించాలని ఆన్నారు.

# రక్త దానం చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన వంగరి ప్రవీణ్

## ఇప్పటికి నిరంతరాయంగా 23 సార్లు రక్త దానం చేసిన దాత




**కాగజ్ నగర్ టౌన్, జూన్ 6 (ప్రజాజ్యోతి):** కాగజ్ నగర్ పట్టణంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ యందు రక్త హీనతతో బాధపడుతు చికిత్స పొందున్న చింతలమానపెల్లి మండలం ఖర్జెల్లీ గ్రామానికి చెందిన మహిళకు అత్యవసరంగా రక్తం అవసరమని ఎల్లప్పుడూ అక్కడి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే గ్రామీణ వైద్యుడు మండల వెంకటేష్ గౌడ్ కాగజ్ నగర్ మండల ఆర్.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షులు తౌటం.శ్రీనివాస్ కి తెలియచేయగానే అసోసియేషన్ మండల సెక్రెటరీ (వంగరి ప్రవీణ్) కి తెలియడంతో సత్వరమే స్పందించి కాగజ్ నగర్ ప్రట్టణం మరియు పరిసర మండలాల ప్రజలకు అందరికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న జీవన్ ధార బ్లడ్ బ్యాంక్ వద్దకు వెళ్లి రక్తదానం చేసి నిండు ప్రాణాల్ని కాపాడారు అలాగే వంగరిప్రవీణ్ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ఆనవాయితీగా పెట్టుకున్నట్లు ఇప్పటికి 23వ సారి రక్త దానం చేశాడు మొత్తముగా 100 సార్లు రక్త దానం చెయ్యాలి అన్నది అతని ఆశయం అని తెలియచేశాడు అలాగే గ్రామీణ ప్రజలు సమయానికి సరియైన ఆహారం తీసుకోకపోవడం తో ఇప్పటికి రక్త హీనతో చాలామంది సమస్యలు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా మహిళలు అందులో గర్భిణీ మహిళలు మరియు చిన్న పిల్లలు అందుకుగాను గ్రామీణ యువత రక్త దానం చేయడం పై అనారోగ్యానికి గురవుతాము అన్న అపోహాలతో భయపడుతూ రక్త దానం చేయడానికి ముందుకు రావడం లేదు రక్త దానం చేయడం వల్ల ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం తో పాటు వారు కూడా ఆరోగ్యవంతగా ఉంటారు కాబట్టి రక్త దానం పట్ల ఎవ్వరు ఎటువంటి అఫోహాలకు పోవద్దు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి యూనియన్ అధ్యక్షులు తౌటం శ్రీనివాస్ మరియు మెరాజ్ హుస్సేన్, మంచాల అశోక్, మండలవెంకటేష్ గౌడ్ అనునిత్యం రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న తోటి ఆర్.ఎం.పి వైద్యున్ని అభినందించారు

# రాజకీయాలతో సంబంధం లేకుండా గ్రామాల అభివృద్ధికి కృషి

## అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 6, (ప్రజా జ్యోతి)** రాజకీయాలతో సంబంధం లే కుండా గ్రామాల అభివృద్ధికి కృ షి చేస్తున్నానని ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు. జైనథ్ మండలం దీపాయి గూడ గ్రా మంలో శ్రీ రాముల కల్యాణ మండపం నిర్మాణ భూమి పూ జ కార్యక్రమానికి ఎమ్మెల్యే ము ఖ్యఅతిథిగా హాజరయ్యారు. 50 లక్షల నిధుల వ్యయంతో కళ్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. మకోడ గ్రా మంలో గ్రామపంచాయతీ బి ల్డింగ్ 20 లక్షల తో ఈరోజు ప్రారంభించారు. ఆకుర్ల గ్రామం లో గ్రామ పంచాయతీ బిల్డింగ్ ని ప్రారంభించారు.అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు అం దే విధంగా చర్యలు చేపడుతు న్నామన్నారు. ఇందులో భాగం గా మొదటి విడతగా గ్రామం లో 30 ఇళ్లను మంజూరు చేసు కోవడం జరిగిందన్నారు. ఒక మంచి ఆలోచనతో నీతితో వి లువలతో కూడిన రాజకీయం చేస్తూ ముందుకు వెళుతున్నా నని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన అవకాశం వల్ల నే అసెంబ్లీలో రైతుల సమస్య లపై మాట్లాడి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. అధికార మనే ది సొంతం కాదని, ప్రజలకు సే వ చేయడమే ముఖ్యమని తెలి పారు. దీపాయిగూడలో నెలకొ న్న సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాన న్నారు. ఏ రోజు కూడా గ్రామా నికి వచ్చినా దీపాయిగూడ గ్రామస్తులు తనకు మనస్ఫూ ర్తితో ఆశీర్వాదం అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో అధికారులు, మండల అ ధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, రాకే ష్ రెడ్డి, అశోక్ రెడ్డి, విశాల్, వి జయ్, గంగాధర్, భూమన్న, వేదవ్యాస్, భూమన్న, సింగడి రమేష్ రెడ్డి, ఆసి రెడ్డి, వెంకట్ రెడ్డి, దత్త తదితరులు పాల్గొ న్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి

## ప్రోటోకాల్ పాటించని అధికారులను వెంటనే సస్పెండ్ చెయ్యాలని డిమాండ్

## బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు కలెక్టరేట్ ముట్టడి

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 06 ప్రజా జ్యోతి** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించాలని కలెక్టరెట్ కార్యాలయం ముందు ధర్నా ఆనం తరం ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో దోపిడీ దగా రౌడీ రాజకీయం ఎక్కువయ్యాయి ప్రజా పాలనలో ప్రోటోకాల్ పాటించడం లేదని ఒక నియోజకవర్గ శాసనసభ్యులు కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ కు సంబంధించిన నాయకులకు ప్రోటోకాల్ లేని వ్యక్తులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు భూమి పూజ చేయించడం దుర్మార్గం కాంగ్రెస్ రాక్షస పాలనలో తెలంగాణ చీకటి అంధకారమైపోయింది ప్రభుత్వ అధికారుల అండదండలతో అరాచకాలు చేస్తూ తెలంగాణ పరువు తీస్తూ చెలామణి అవుతున్నా ప్రజలు అన్ని గమనిస్తున్నారని కాంగ్రెస్ కు తొందరలోనే స్థానిక ఎన్నికల్లో చరమగీతం పాడి గుణపాఠం చెప్తారని మండిపడ్డారు ప్రోటోకాల్ పాటించని సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోవా లక్ష్మీ కలెక్టరేట్ కార్యాలయం దగ్గర డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఆసిఫాబాద్ బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# సొంత గ్రామ సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

## జాడి రాజేందర్, కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి

**ప్రజాజ్యోతి జూన్ 06(చెన్నూరు)** సొంత గ్రామంలోని సమస్యల పరిష్కరిస్తూ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్ అన్నారు. శుక్రవారం రోజున వెంకంపేట గ్రామం దుబ్బగూడెం కాలనీకి వెళ్ళు రోడ్డుపై భారీ గుంత ఏర్పడగా, గ్రామ యువకుల ద్వారా విషయం తెలుసుకున్న రాజేందర్ సొంత ఖర్చులతో మరమ్మత్తులు నిర్వహించారు. వర్షాకాల నేపథ్యంలో గుంత కారణంగా తీవ్ర ఇబ్బందులతో పాటు అత్యవసర సమయంలో అంబులెన్సు కూడా వెళ్ళడానికి వీలు లేకుండా పోయిందని, అలాంటి ఇబ్బందులనే దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యగా రోడ్డు మరమ్మత్తులు నిర్వహించినట్లు రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాడి శ్రీధర్, వర్షిత్, పసుల రాజసమ్మయ్య, మోతె శ్రీను, హరీష్, శివాజీ, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

**ప్రజాజ్యోతి జూన్ 06(చెన్నూరు)** చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, సరోజన దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నూరు పట్టణంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సరోజన దంపతులు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. వివేక్ వెంకటస్వామి సరోజన దంపతులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటున్నారని, విశాఖ చారిటేబుల్ ట్రస్టు చే నిర్వహించబడుతున్న సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ పట్టణ అధ్యక్షుడు చెన్న సూర్య నారాయణ, మహ్మద్ జైనీల్ అబ్దీన్, షేక్ సలీం, తుమ్మల రఘునందన్ రెడ్డి, కోటపల్లి, భీమారం మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై దౌర్జన్యం సరికాదు

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

బేజ్జూర్ జూన్06(ప్రజా జ్యోతి) మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్పి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మర్థిడి గ్రామనికి చేందిన కోందరు బేజ్జూర్ పోలీసులపై దాడి చేయడం సరికాదు.దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మరియు పోడు రైతులని అటవి విశాఖ అధికారులు రైతులను ఇబ్బంది పెట్టవద్దనిఅన్నారు. నిరుపేదల రైతులు వ్యవసాయం చేసుకుంటేనే వారికి జీవన ఉపాధి అని అన్నారు. గత 40 సంవత్సరాల నుంచి చేసుకుంటున్న పోడుభూములపై కూడా అటవిశాఖ అధికారులు భూములు లాక్కుంటామని. పోడు భూముల రైతులను బెదిరిస్తున్నారు. పోడు రైతులకు. ప్రజలకు అండగా ఉంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఖాజాసమియెద్దిన్.సారయ్య.రాజలింగు.తదితరులున్నారు



# జగన్నాథపూర్ ప్రాజెక్టుతో వ్యవసాయ శ్రేయస్సు, నీటి భద్రత

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి





**కాగజ్నగర్ రూరల్ జూన్ 06 ప్రజా జ్యోతి** జిల్లాలోని కాగజ్ నగర్ మండలంలో చేపట్టిన జగన్నాథపూర్ ప్రాజెక్టుతో వ్యవసాయ శ్రేయస్సు, నీటి భద్రత జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలంలోని జగన్నాథపూర్ ప్రాజెక్టు పరిస్థితిని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించిన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జగన్నాథపూర్ ప్రాజెక్టు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రాజెక్టు ద్వారా జిల్లాలో వ్యవసాయ శ్రేయస్సు, నీటి భద్రత పెంపొందించడం జరుగుతుందని, లక్ష్యం దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రాజెక్టు ప్రస్తుత స్థితిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పి ఎం కె ఎస్ వై, జె జె ఎం పథకాల స్థితిగతులను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం నోడల్ అధికారి, 2 టెక్నికల్ ఆఫీసర్, ఇతర అధికారులతో కూడిన 32 బృందాలను నియమించడం జరిగిందని, దేశంలోని 14 రాష్ట్రాలలో 61 జిల్లాలలో ఈ బృందాలు పర్యటించి ప్రాజెక్టుల పరిస్థితులతో నివేదిక అందిస్తారని తెలిపారు. ప్రాజెక్టు యొక్క భౌతిక, ఆర్థిక స్థితులు, ప్రాజెక్టు పూర్తి కాకపోవడానికి గల కారణాలు, పెండింగ్ పనుల వివరాలు, నీటి వనరుల వినియోగం, ప్రాజెక్టులలో ప్రజల భాగస్వామ్యం ఇతర అన్ని అంశాలను పరిశీలించి నివేదిక రూపొందిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 7 బృందాలను నియమించడం జరిగిందని, నోడల్ అధికారి వినోద్ శేషన్ నేతృత్వంలోని బృందం జిల్లాలోని పెద్ద వాగు జగన్నాథపూర్ ప్రాజెక్టును సందర్శించి స్థితిగతులను పరిశీలిస్తుందని తెలిపారు. ఈ బృందం ఈ నెల 9వ తేదీన ఉదయం 9 గంటలకు ప్రాజెక్టును సందర్శిస్తుందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ప్రాజెక్టు పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈ ఈ ప్రభాకర్, డి . ఈ. లు, ఎ. ఈ. లు, కాగజ్ నగర్ గ్రామీణ నీటి సరఫరా శాఖ డి. ఈ.లు, ఎ. ఈ. లు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



## సమాజ విగ్రహం ఏర్పాటు అభినందినీయం

### దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధరావత్ ప్రవీణ్ నాయక్

**నార్నూర్ జూన్ 06 ప్రజా జ్యోతి** సంత్ శ్రీ సేవాలల్ మహారాజ్ మరియు తపస్వి రామారావ్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన పనులు శుక్రవారం పరిశీలించిన దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ దారావత్ ప్రవీణ్ నాయక్ తమవంతుగా బిరెండు లక్షల డెబ్బై. ఐదు వేల రూపాయలులి(275000) విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూత్ సభ్యులు మరియు దివ్యశ్రీ ఫౌండేషన్ సభ్యులు సంత్ శ్రీ సేవాలల్ ఎంప్లాయీస్ యూనియన్ పాల్గొన్నారు...



## వివాహ మహోత్సవంలో పాల్గొన్న గజానంద్ నాయక్

**నార్నూర్ జూన్ 06 ప్రజా జ్యోతి** ఏంపల్లిలో జరిగిన నార్నూర్ మండల కేంద్రానికి చెందిన పవార్ రోహిదాస్ కుమారుడు రాథోడ్ సీతారామ్ కుమార్తె వివాహ మహోత్సవంలో లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా నూతన వధు వరులను నిండు నూరేళ్లు సుఖా శాంతులతో జీవించాలని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు లిబంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డీ నాయక్, చౌహన్ యశ్వంత్ రావ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఊర్వేత రూప్ దేవ్, టిఆర్ఎస్మండల అధ్యక్షుడు మెస్రం హన్మంత్ రావ్, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆడే వసంత్ చ దిగంబర్ ఆడే, మాజీ సర్పంచులు గోవింద్, మాడావి రూప్ దేవ్, రాథోడ్ విష్ణు, సంతోష్, దళిత రత్న అవార్డు గ్రహీత కోర్రల మహేందర్, ఏఎంసి డైరెక్టర్ జాదవ్ కైలాష్ , శ్రీరామ్ పవార్, గులాబ్ మహారాజ్ మర కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.



## దిలావర్పూర్ మేడంపల్లిలలో రెవెన్యూ సదస్సులు

ఖానాపూర్ జూన్ 6( ప్రజా జ్యోతి ) రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన రెవెన్యూ సదస్సులు ఖానాపూర్ మండలంలోని దిలావర్పూర్ మేడం పల్లి గ్రామాలలో శుక్రవారం నిర్వహించారు దిలావర్ పూర్ లో తాసిల్దార్ సుజాత మేడం పల్లిలో సీనియర్ అసిస్టెంట్ సి సబిత లో ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పట్టా మార్పు సాదా బైనమా తప్పుల పేర్ల సంబంధించిన ఆర్జీలు సమర్పించినట్లు తెలిపారు



## విద్యాభివృద్ధికి కృషి చేయాలి

### పాతల్లాపూర్ హైస్కూల్లో బడిబాట గ్రామసభ

**ఖానాపూర్ జూన్ 6( ప్రజా జ్యోతి)** విద్యాభివృద్ధికి పాఠశాల సౌకర్యాలకు అందరూ కృషి చేయాలని పలువురు వ్యాఖ్యానించారు ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బడిబాట గ్రామ సభ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆసురి రమాదేవి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అతిథులుగా ఎంపీడీవో సునీత ఎంఈఓ ప్రేమ్ సాగర్ ఏ ఏ పీ సి చైర్మన్ గంగరాజం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నెహ్రూ తో పాటు గ్రామ కార్యదర్శి భోజన్న లో పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రగతికి సంబంధించిన కరపత్రాలను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు అనంతరం పాఠశాల పోషకులు విద్యార్థులు గ్రామ యువకులు తదితరులు బడిబాట సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు విద్యార్థులను సర్కార్బడుల్లోనే చేర్పించాలని విద్యార్థులకు అన్ని రకాలుగా ఉచితంగా పుస్తకాలు భోజనానికి వసతి స్కాలర్షిప్లు అందించబడుతున్నాయని ప్రధానోపాధ్యాయులు ఆసూరి రమాదేవి అన్నారు

## ఆసుపత్రుల్లో అధిక చార్జీలు వద్దు

### కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్6 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ – 2010 నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిందేనని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం – 2010, మహిళ శిశు రక్షణ చట్టాల అమలు, పర్యవేక్షణ అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మహిళా శిశు రక్షణ చట్టాల అమలులో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ఆసుపత్రులు రోగుల నుండి అధిక చార్జీలు వసూలు చేయకూడదని, ప్రతి ఆసుపత్రిలో రేటు చార్ట్ను రిసెప్షన్ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రోగులతో మర్యాదగా మాట్లాడే తీరు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఆసుపత్రిలో కనీస ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, బయో మెడికల్ వేస్ట్ను సక్రమంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ వైద్య సంస్థలు, స్కానింగ్ సెంటర్లు, డయాగ్నొస్టిక్ ల్యాబ్లు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం కింద నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధంగా పనిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పీసీ మరియు పీఎన్డీటీ చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, లింగ నిర్ధారణకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని సూచించారు. సంబంధిత చర్యలకు పాల్పడే వారిపై ఫిర్యాదు చేసేందుకు ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 7337448722 ను సంప్రదించాలని సూచించారు. ఆన్లైన్ మానిటరింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని, తగిన ఫీల్డ్ తనిఖీలను నిర్వహించాల్సిందిగా వైద్యాధికారులకు సూచించారు. మానవతా విలువలు మరవకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు. రోగులకు సంబంధించిన అన్ని వివరాలను ఆన్లైన్లో సమయానికి అప్డేట్ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం పిసి మరియు పిఎన్ డిటి చట్టం, అమ్మ రక్ష పోస్టర్లను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.రాజేందర్, వైద్యులు గోపాల్ సింగ్, సురేష్, సరోజ, సునీల్, ప్రైవేట్ వైద్య సంస్థల ప్రతినిధులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు, ల్యాబ్ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడే వెంగ్వాపేట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ శిఖర ప్రతిష్ట

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్6 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా వెంగ్వపేట గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నూతన శిఖర ప్రతిష్ట నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ మరియు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు భూమన్న ఒక ప్రకటనలో తెలిపారు ఇట్టి కార్యక్రమం నిర్మల్ కు చెందిన ఇమ్మడి సమ్మయ్య వంశస్థుడు ఇమ్మడి రామయ్య పుత్రుడైన ఇమ్మడి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు .ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలుపుతూ ఈ కార్యక్రమంలో రుత్వికులుగా సోన్ కు చెందిన కట్టె కళ్యాన్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని ఇమ్మడి సంతోష్ తెలియజేశారు.




## భూ భారతి రెవిన్యూ సదస్సులలో దరఖాస్తులో గైకొంటున్న అధికారులు

### కొన సాగుతున్న భూబారతి రెవిన్యూ సదస్సు

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 6** భూభారతి రెవిన్యూ సదస్సు బజార్ హత్నూర్ మండలం లోని గంగాపూర్, దేగాం గ్రామాలలో శుక్రవారం రోజు కొనసాగాయి.భూ భారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు. గంగాపూర్. దేగామా రెండు గ్రామాలలో 45 దరఖాస్తులను స్వీకరిశీచినట్లుతహసీల్ అధికారు లు తెలిపారు. భూ సమస్యలకు సంబందించిన చిన్న చిన్న సవరణలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం తహసీల్దార్ కె. శ్యామ్ సుందర్, డి టీ పవార్ హీరాలాల్, ఆర్ ఐ లు నూర్ సింగ్,మహేందర్లు, కార్యాలయ అధికారులు సాగర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నరేష్, రమేష్,గౌతమ్, వికాస్,ఆశతాయి, పంచాయతీ కార్యదర్శి లు శంకర్, రెడ్యానాయక్ లు పలువురు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## సింగపూర్‌లో ఇందిరమ్మ లబ్ధిదారులు ఎంపిక

### ఎంపీఓ రత్నాకర్ రావు

ఖానాపూర్ జూన్ 6 (ప్రజా జ్యోతి) ఖానాపూర్ మండలంలోని సింగపూర్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను ఎంపీ ఓ రత్నాకర్ రావు పంపిణీ చేశారు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులతో జరిగిందని జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యేబొజ్జు పటేల్ పర్యవేక్షణలో అసలైన లబ్ధిదాలను ఎంపిక చేయడం జరుగుతుందని ఎంపీ ఓ రత్నాకర్ అన్నారు

# వర్షాకాలంలో వరదల నియంత్రణకు సమర్థ చర్యలు తీసుకోవాలి

### నిర్మల్ జిల్లా ఫ్లడ్ మ్యానువల్-2025 పుస్తకావిష్కరణలో కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్6 (ప్రజాజ్యోతి):** వర్షాకాలంలో సంభవించే వరదల్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన చాంబరులో నిర్మల్ జిల్లా ఫ్లడ్ మ్యానువల్-2025 పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరంలో జిల్లాలో నమోదైన వరదల వివరాలు, వాటి తీవ్రత, వాటివల్ల జరిగిన ఆస్తి, పంట నష్టం తదితర సమాచారాన్ని ఈ పుస్తకంలో సమగ్రంగా పొందుపరిచినట్టు తెలిపారు. నివాస గృహాలు, రహదారులు, వంతెనలు, వ్యవసాయ పంటలకు జరిగిన నష్టం అంచనాలు, విలువలు వివరంగా పొందుపరచినట్లు చెప్పారు. ప్రస్తుత వర్షాకాలంలో తక్షణం తీసుకోవలసిన చర్యలు, సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లు వంటి అంశాలు ఈ మ్యానువల్‌లో పొందుపరిచినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంలో జాప్యం జరగకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ కుమార్, ముఖ్య ప్రణాళికాధికారి జీవరత్నం, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించేందుకే ఫ్లాగ్ మార్చ్

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**బక్రీద్ సందర్భంగా పట్టణంలో 300 మంది పోలీసు సిబ్బంది తో భారీ ఫ్లాగ్ మార్చ్**

**ఉట్నూర్, ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ల, రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫ్లాగ్ మార్చ్**

**పట్టణంలోని ప్రధాన కూడళ్ళ గుండా కొనసాగిన ఫ్లాగ్ మార్చ్**

**శాంతినగర్, బొక్కలగుడ, మహాలక్ష్మి వడ, క్రాంతి నగర్, ఖానాపూర్ ఏరియాలలో కొన సాగిన ఫ్లాగ్ మార్చ్**

**ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్ష లు తెలియజేసిన జిల్లా ఎస్పీ**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 6, (ప్రజా జ్యోతి)** పట్టణంలో బక్రీద్ పండుగ సం దర్భంగా ప్రజలందరికీ పోలీసు లు రక్షణ కల్పిస్తూ అందు బా టులో ఉన్నారని నమ్మకాన్ని పెంపొందించేందుకే ఆదిలా బాద్ పట్టణంలో భారీ ఎత్తున 300 మంది పోలీసు సిబ్బంది తో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ అధ్యక్షతన భారీ ఫ్లాగ్ మా ర్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ఆదిలాబాద్ పట్టణం లోని ప్రధాన కూడళ్ళ గుండా కొనసాగి ఆదిలాబాద్ ఒకటో, పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ము గిసింది. ఈ ఫ్లాగ్ మార్చ్ ప్రజ లలో పోలీసుల పట్ల నమ్మకా న్ని, ధైర్యాన్ని పెంపొందించు తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలందరికీ బక్రీద్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఆదిలా బాద్ జిల్లాలో పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగను నిర్వహించుకోవాల ని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి నగర్, బొక్కల గుడ, మసూద్ చౌక్, అబ్దుల్లా చౌక్, రెండవ పట్టణ పోలీస్ స్టే షన్ పరిధిలో ఇందిరానగర్, మార్కెట్ యార్డు, భాగ్యనగర్, మహాలక్ష్మి వడ, క్రాంతి నగర్ ఏరియాలలో ఉట్నూర్ లో కూ డా ఫ్లాగ్ మార్చ్ లను నిర్వ హించినట్లు తెలిపారు.



## మహిళలకు అండగా ఆదిలా బాద్ షీ టీం

**బాధితురాలి ఫిర్యాదు మేరకు ఆన్ లైన్ లో వేధిస్తున్న యువ కుని అరెస్ట్**

**అదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**మహారాష్ట్ర నుండి నిందితుని పట్టుకొచ్చిన షీ టీం బృందం**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 6, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలోని సన్ షైన్ హబ్ లో విధులు నిర్వర్తి స్తున్న ఒక మహిళ ఫిర్యాదుతో మహారాష్ట్రలోని పాఠంకు చెం దిన నిందితుడు గొంటిముక్కు ల కరణ్ ను శుక్రవారం మహా రాష్ట్ర నుండి ఆదిలాబాద్ పట్ట ణానికి తీసుకువచ్చి ఆదిలాబా ద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేష న్ లో కేసు నమోదు చేయడం జరిగిందని షీ టీం ఇన్చార్జ్ ఏ ఎస్ఐ బి సుశీల తెలిపారు. వివరాలలో నిందితుడు మహి ళకు అనవసరంగా వాట్సాప్ లో వేధిస్తూ, అనవసరంగా ఫో న్లు చేస్తూ వెంటపడుతూ, అస భ్యకరంగా ప్రవర్తించడం వల్ల, ఫోన్లో వాట్సఅప్ ద్వారా మహి ళను అసభ్యకరంగా అసభ్య పదజాలంతో తిట్టడం తో మ హిళ షీ టీం బృందాన్ని సంప్ర దించడం జరిగింది. షీటీం బృం దం సహకారంతో శుక్రవారం అతనిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు న మోదుచేసి అరెస్టు చేసినట్లు తె లిపారు.

## బాల్య వివాహం చేయడం చట్ట రిత్యా నేరం

**బాధితురాలి ఫిర్యాదు మేరకు షీ టీం కార్యచరణ**

**బాల్యవివాహాన్ని అడ్డుకున్న అ ధికారులు**

**తల్లిదండ్రులకు కౌన్సిలింగ్.. షీ టీం ఇన్చార్జ్ బి సుశీల**

**అత్యవసర సమయాలలో ఆది లాబాద్ షీ టీం బృందాన్ని సం ప్రదించండి**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 6, (ప్రజా జ్యోతి)** బాల్యవివాహాలు చేయడం చ ట్టరీత్య నేరం అని చట్ట రిత్యా నేరమని షీ టీం ఇంచార్జ్ పి సుశీల అన్నారు. ఉట్నూర్ మండలంలోని ఓ గ్రామంలో ని బాధితురాలు నేరుగా షీ టీం ను సంప్రదించగా, ఈ మేరకు షీ టీం ఇన్చార్జ్ బి సుశీల శుక్ర వారం ఉట్నూరు సిఐ సహకా రంతో చైల్డ్ వెల్ఫేర్, డి సి పి యు, చైల్డ్ లైన్, షూర్ ఎన్జీవో, షీ టీం కానిస్టేబుల్, పోలీసులు కలిసి తల్లితండ్రులకు కౌన్సి లింగ్ నిర్వహించారు. షీ టీం ఇంచార్జ్ మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్ర కారం బాల్య వివాహాలు చేయ డం తప్పన్నారు. బాల్య వివా హం నిషేధ చట్టం ద్వారా రెం డు లక్షల జరిమానా, సంవత్స రంపాటు జైలుశిక్ష విధించడం జరుగుతుందని వివరించారు. అమ్మాయికి 18 సంవత్సరాలు నిండిన తర్వాత, అబ్బాయికి 21 సంవత్సరం నిండిన తర్వా తనే వివాహాలు నిర్వహించాల ని, అమ్మాయికి 16 సంవత్సరా లు, మహారాష్ట్ర చంద్రపూర్ జి ల్లాకు చెందిన మేజర్ అబ్బా యితో ఈనెల 8వ తేదీన పెండ్లి నిశ్చయించారు. ఇలా పెళ్లి చే యడంతో అమ్మాయి ఉజ్వల భవిష్యత్తు నాశన మవుతుంద న్నారు. అమ్మాయి తల్లితండ్రు ల నుంచి బాల్య వివాహం చే యమని ఒప్పంద పత్రాన్ని రా సి ఇచ్చారు. వారి వెంట ఐసిడి ఎస్ సూపర్వైజర్ చిత్రకళ, చై ల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ పద్మ, షీ టీం కానిస్టేబుల్ రోహిణి, షూర్ ఎన్జీవో కోఆర్డినేటర్ కె.వినోద్, ఏఎస్ఐ ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎంపీడీవో రాధ





**లక్ష్మణ చాంద, జులై 6(ప్రజా జ్యోతి)** సీజనల్ వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండేందుకు శుక్రవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతు ప్రతి గ్రామ పంచాయతీలు శుక్రవారం, మంగళవారం రోజులలో డ్రైడేను నిర్వహించాలని అన్నారు. బ్లీచింగ్ పౌడర్, బయోటెక్ స్ప్రే గ్రామ పంచాయతీలో అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీలు ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అన్నారు. అనంతరం మాచాపూర్ గ్రామంలో డ్రైడేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రత్యూష, ఎంపీఓ అమీర్ ఖాన్, ఎంపీఓ సరిత పాల్గొన్నారు.

---



## జడ్పీఎస్ఎస్ లో బడి బాట కార్యక్రమం

**బడులకు పిల్లలను తల్లీ దండ్రులు బాధ్యతగాపంపాలి.**

**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి జూన్ 6** బజార్హత్నూర్ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బజారహత్నూర్లో శుక్రవారం రోజు బడిబాట గ్రామసభను ఉదయం 9 గంటలకు నిర్వహించారు. ఈ సభలో ఎంపీడీఓ మాట్లాడారు.బడి ఈడు పిల్లలను బడులలో తల్లిదండ్రులు చేర్పించాలని, బాధ్యత గా పంపించాలని అన్నారు ఈ కార్యక్రమం లోబజార్ హత్నూర్ గ్రామ నాయకులు జె.పాండురంగ్, మాజీ ఎంపీటీసీ, చట్ల వినిల్ పాక్స్ డైరెక్టర్, మాజీ ఎస్ఎం సీ చైర్మన్ కె విట్టల్,ప్రధాన ఉపాధ్యాయులు జె. భూమన్న పి ఎస్ ఎచ్ ఎం కౌసల్య, ఎంపీ పి ఎస్ ఎచ్ ఎం సదానందం, అంగన్వాడీ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## బడిబాట కార్యక్రమం

**బోథ్, జూన్ 6 (ప్రజా జ్యోతి)**బోథ్ మండలంలోని కుచులాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామసభను నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రావ్యరాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల గొప్పతనం గురించి,తాము చేపట్టే కార్యక్రమాల గురించి గ్రామస్తులకు వివరించారు. అదేవిధంగా ఈ విద్యాసంవత్సరం పాఠశాల నుండి గురుకుల పరీక్షలో సీటు సాధించిన విద్యార్థులు ఎం.సంజన ఏ ఏ.శశాంక్ ఎస్.శ్రీవల్లి, ఏ.హర్షిణి లను తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రణధీర్,పంచాయతీ కార్యదర్శి అశోక్, వి డి సి చైర్మన్ భోజారెడ్డి, ఏ ఏ పి సి చైర్మన్ ప్రమీల, అంగన్వాడీ కార్యకర్తలు ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

**బోథ్,జూన్ 6 (ప్రజా జ్యోతి)** బోథ్, కంటేగాం, బాబేర తండా గ్రామాలలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ఎల్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మించే లబ్ధిదారులు ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు పాటించాలని సూచించినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వం నాలుగు దశలలో అందించే ఐదు లక్షల ఆర్థిక సహాయం గూర్చి వివరించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏ పీ ఓ జగదేరావ్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ,లబ్ధిదారులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలును సమర్థవంతంగా నిర్వహిస్తున్నాము

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్6 (ప్రజాజ్యోతి):** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌరసరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ అభిలాష అభినవ్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అంతటా వరి కొనుగోలు చివరి దశకు చేరుకున్నదని, మిగిలిన ధాన్యాన్ని నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల వల్ల కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదురైనప్పటికీ, అధికారుల సమిష్టి కృషితో సజావుగా కొనుగోలు కొనసాగిందని చెప్పారు. తడిసిన ధాన్యాన్ని కూడా రైతుల నుంచి మద్దతు ధరకు సేకరిస్తున్నామని, ఒక్క గింజ మిగలకుండా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు 1,76,843 మె.టన్నుల వరి సేకరించామని, గత ఏడాదితో పోలిస్తే 6,090 మె.టన్నులు అధికమని చెప్పారు. 38,841 మంది రైతులు పడి విక్రయించగా, మొత్తం ప్రక్రియను డీసీఎస్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ నెంబర్ 9182958858 ను సంప్రదించాలని సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా, అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీసీఎస్ఓ కిరణ్ కుమార్, మేనేజర్ సుధాకర్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ జిల్లాలో 25 వీడివికేలు మంజూరు

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 6, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉ ట్నూర్ పరిధిలో 25 పివిటిజి గ్రామాలకు పిఎన్ జన్మన్ పథ కం ద్వారా 25 విడివికెలు మం జూరు అయినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త తెలిపారు. మంజూరి అయిన 25 వి డి వి కే లకు ఈడిపి, ఈఏపి ట్రైనింగ్ పూర్తి కావడం జరిగిందని అన్నారు. తద్వారా ఈ 25 వి డి వికె ల అధ్యక్షు లు, ప్రధాన కార్యదర్శులు పిలి చి గిరిజన సంక్షేమ శాఖ కార్యా లయం నుండి వచ్చిన అధికా రులు, ప్రాజెక్టు అధికారిని ఉ ట్నూర్, జె ఎస్ ఎస్,ఐ టి డి ఏ సిబ్బంది తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో మినీ దాల్ మిల్, పచ్చళ్ళ తయారీ, పౌల్ట్రీ ఫార్మ్, పేపర్ ప్లేట్ తయారీ కేంద్రం,ఇప్పపర క, నూనె తయారీ కేంద్రం, వెదు రు కర్ర, తయారీ కేంద్రాలకు కా వాల్సిన పరికరాలు, మిషనరీ లు వాటికి కావాల్సిన రా మెటీ రియల్ గురించి క్లుప్తంగా చ ర్చించి నట్లు తెలిపారు.వీటి యొక్క మిషనరీలు, పరికరా లు కొనుగోలు కోసం టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో దిలీప్ కుమార్ డిడి ఎడ్యుకేషన్, కమిషనర్ ఆఫీస్ గిరిజన శాఖ, లక్ష్మీ ప్రసాద్ ఎస్ ఎం ఎం ట్రైకర్, సాయి చరణ్ టి సి ఆర్ ఉ టి ఐ, సందీప్ శర్మ ఆర్ ఎం ట్రైఫెడ్, ప్రవీణ్ డిపిఓ, జె ఎస్ ఎస్ విడివికే స భ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయుని పెళ్లికి హాజరైన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**లక్ష్మణ చాంద, జూలై 6 (ప్రజా జ్యోతి)** లక్ష్మణ చాంద మండలంలోని కనకాపూర్ గ్రామం లోని కెఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఇటీవల జరిగిన మన తెలంగాణ పాత్రికేయుడు గుజ్జారి ఈశ్వర్ వివాహానికి నిర్మల్ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, గాండ్ల చిన్నయ్య, అడ్వాల రమేష్, సురకంటి ముత్యం రెడ్డి, ఓసరాజు, పోశెట్టి, పడిగెల సురేష్ బీజేపీ నాయకులు ఇతర పార్టీల నాయకులు పాత్రికేయులు తదితరులు హాజరైనారు.



## దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దారావత్ ప్రవీణ్ నాయక్

### నాగల్కొండ యూత్ ఆధ్వర్యంలో సన్మానం

**నార్నూర్ జూన్ 06(ప్రజా జ్యోతి)** మండలం లోని నాగల్కొండ గ్రామంలో పర్యటించిన దారావత్ ప్రవీణ్ నాయక్ యూత్ సభ్యులు మరియుగ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో జాదవ్ జితేందర్ జాదవ్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## చైల్డ్ ఫోర్నోగ్రఫీపై కఠిన చర్యలు

### ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్6 (ప్రజాజ్యోతి):** చైల్డ్ ఫోర్నోగ్రఫీ వీడియోలు చూసిన నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వీటిని రూపొందించిన కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ జానకి షర్మిల పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో కొందరు ఈ సంబంధిత వీడియోలను చూడడం వాటిని సామాజిక మాద్యాల్లో షేర్ చేయడం లాంటి ఘటనలు చోటు చేసుకుంటూన్నాయని ఇది చట్టరీత్యా నేరమని వివరించారు. దీంతోపాటు మహిళలు ఆడపిల్లల చిత్రాలను సేకరించి వారిపై అసభ్యకరంగా ఇలాంటి వీడియోలు రూపొందిస్తున్న సమాచారం వుందన్నారు.ఇలా చేసే వారిపై ఫోక్సో కేసులు నమోదు చేస్తామన్నారు . ఎవరి కంటపడకుండా ఈ వీడియోలు చూడడం రూపొందిస్తున్నామన్న భ్రమలో కొంతమంది ఉన్నారని వీరిని ఐటీ నిపుణులతో గుర్తిస్తున్నామన్నారు. అలాంటి వారిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు ఉంటాయని వివరించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలి తప్ప ఇలాంటి అసభ్యకరమైన వాటికి వినియోగిస్తే శిక్ష అర్హులు అవుతారని సూచించారు. ఎవరికైనా దీనివల్ల హాని కలుగుతుందని అనిపిస్తే వెంటనే తమ పోలీసు శాఖకు సంప్రదించాలని 871 265 9599 ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# పర్యావరణానికి హాని కలిగించే వాటికి దూరంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 6, (ప్రజా జ్యోతి)** పర్యావరణానికి హాని కరమైన పద్ధతుల నుండి ప్రజలు దూ రంగా ఉండాలని, వాటిపై అధి కారులు చర్యలు తీసుకో వాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అ న్నారు. స్వచ్ఛ భారత్ మిషన్, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, వి నూత్న పరిష్కారాలు , అమ్మ ఆదర్శ పాఠశాల చెల్లింపులు , వన మహొత్సవం ఎజెండా అంశాల పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికా రులతో సమీక్షా సమావేశం ని ర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాల ను నిర్వహించడానికి సమగ్ర ప రిష్కారాలు అవసరం అని ఇం దులో ప్లాస్టిక్ వినియోగాన్ని త గ్గించడం, రీసైక్లింగ్ ,పారవేయ డం మెరుగుపరచడం, పర్యా వరణానికి హానికరమైన పద్ధ తుల నుండి దూరంగా ఉండేం దుకు చర్యలు చేపట్టాలని, ఇ చ్చోడ, ఉట్నూర్, జైనథ్ లలో రీ సైకిలింగ్ ఏర్పాటుకు చర్య లు చేపట్టాలని అన్నారు.లేబర్ ద్వారా ఫిట్టింగ్ ప్లాంట్స్ రెడీ చేయాలని అన్నారు.2025 సంవత్సరంలో శాఖల వారిగా మొక్కలు నాటేందుకు నిర్దేశిం చిన లక్ష్యం 46.574 లక్షలు, 2026 సంవత్సరంలో 38.938 లక్షలు లక్ష్యాలను సాధించాల ని అన్నారు.వనమహొత్సవం లో భాగంగా అవెన్యూ, బండ్, కమ్యూనిటీ ప్లాంటేషన్, హరి తవనాలు, ఈత ట్యాంక్ బం డ్, ఎంజి ఎన్ ఆర్ ఈ జి ఎస్, హొమ్ స్టీడ్ లలో



నాటడానికి గాను జిల్లా లక్ష్యం 27,87,000 గా నిర్ణయించడం జరిగిందన్నా రు.మహిళ సంఘాలకు అప్ప గించిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులు చేసిన మహిళలకు 18జిఎస్ టి కట్ చేస్తున్నా రని , మూడు జిల్లా సమాఖ్య కటింగ్స్ నీ విడుదల చేయాల ని జిల్లా ప్రెసిడెంట్ ముదుల్కర్ వనజ సెక్రటరీ ప్రేమల ఆయా మండల మహిళలు గత నెల కలెక్టర్ ను కలిసి వినతి పత్రా న్ని ఇవ్వడం జరిగిందని అన్నా రు.ఈ సందర్భంగా ఈ రోజు మీటింగ్ నిర్వహించి అధికారు లతో చర్చించారు. కొన్నికొన్ని గ్రామాలలో ఎం బి రికార్డు సరిగ్గా జరగలేదని, మళ్ళీ ఇం కో సారి ఎం బి రికార్డు చేయిం చాలని 18జిఎస్ టి 3 జిల్లా సమాఖ్య అమౌంట్ నీ విడుదల చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సాను కూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు .

## భూభారతి చట్టం అమలుతో ప్రజల భూసమస్యలకు పరిష్కారం లభిస్తుంది

### కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్6 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని యాకర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజల భూ సమస్యలను అధికారులే ప్రత్యక్షంగా గ్రామాలకు వచ్చి స్వీకరిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిన తరువాత భూ రికార్డుల పరంగా ఎన్నో సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రెండు దశల్లో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తులను సదస్సుల సందర్భంగా సమర్పించాలని, వాటిని అధికారులు పరిశీలించి పరిష్కరిస్తారని కలెక్టర్ వివరించారు. దరఖాస్తులన్నింటినీ రిజిస్టర్లలో నమోదు చేసి, అభ్యర్థులకు రసీదులు అందించాలని అధికారులకు సూచించారు. సదస్సులకు హాజరయ్యే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన కలెక్టర్... ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఆతరువాత బడిబాట కార్యక్రమం, పాఠశాల విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలపై చేపడుతున్న కార్యక్రమాలపై మండల విద్యాశాఖ అధికారులను కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్ శ్రీదేవి, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జాగిలాలు ఆపద సమయంలో చక్కటి విధులు నిర్వర్తిస్తాయి

### జాగిలాలకు వ్యాయామం చే యిస్తూ ఆరోగ్యంగా ఉండేలా చూడాలి
### జాగిలాలకు వేసవి ఉపశమ నం కై ఈత కొలను ప్రారంభం
### జిల్లాలో 8 జాగిలాలకు ప్రత్యే కంగా ఈత కొలను
### విధులను నిర్వర్తించి ఈత కొల నులో సేద తీరనున్న జిల్లాజాగి లాలు
### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 6, (ప్రజా జ్యోతి)** జాగిలాలు వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్నీ కాపాడుకుంటూ ఉన్నప్పుడు విధులలో ఉత్తమ ప్రదర్శనను అందిస్తాయనిజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపా



రు. స్థానిక పోలీస్ హెడ్ క్వార్ట ర్స్ లో జాగిలాల బృందానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ తకొలను ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీమా ట్లాడుతూ జాగిలాలు విధులు నిర్వర్తించి సేద తీరడానికి ఈ ఈత కోలను ఉపయోగపడు తుందని తెలిపారు. వేసవి కా లంలో ఎండ తీవ్రతను తట్టుకో వడానికి వాటి ఆరోగ్యం దృష్ట ఈతకోలను ను ప్రారంభించ డం జరిగిందని తెలిపారు. అదే విధంగా అత్యవసర సమయా లలో నదులలో, వాగులలో తమను తాము కాపాడు కోవ డానికి, ఇతరులను రక్షించ డా నికి జాగి లాలకు ప్రత్యేకంగా ఈత అవసరం ఎంతగానో ఉం టుందని, అలాంటి సందర్భం లో ఎలాంటి ఇబ్బందులు కల గకుండా ముందస్తు జాగ్రత్తలతో ఈ ఈతకొలను ప్రారంభించి శిక్షణను అందజేయడం జరిగిం దని తెలిపారు. జిల్లాలో ప్రస్తు తం ఎనిమిది జాగిలాలు ఉండ గా అందులో ఐదు పేలుడు ప దార్థాలను కనుగొనే జాగిలా లు, రెండు నేరస్తులను పట్టు కునే విధంగా శిక్షణ పొందిన జాగిలాలు, మాదక ద్రవ్యాల ను, గంజాయి లాంటి వాటిని కనుగొనడంలో ఉన్న ఒక జాగి లం అందుబాటులో ఉందని తెలిపారు. వీటన్నిటికీ ఈత కొలను ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీ పో తారం శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్ పెక్టర్, డి వెంకటి, ఎన్ చంద్రశే ఖర్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ పి రమేష్, సాయుధ పోలీస్ సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.